గదులు పరిశీలిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

రెబ్బెన, సెప్టెంబర్ 18 : కార్యాలయ పరిధిలోని పరిసరాలు, గదులు శుభ్రంగా ఉంచుకోవాలని బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వచ్ఛతా పక్వాడా (స్పెషల్ కాంపెయిన్ 4.0) కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి ఏరియా గోలేటి జీఎం కార్యాలయంలోని అన్ని డిపార్టుమెంట్లను బుధవారం ఆయన తనిఖీ చేశారు. గోడల పగుళ్లకు మరమ్మతులు చేయాలని, బీరువాలకు పెయింట్ వేయించాలని సివిల్ అధికారులకు సూచించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని, మరోసారి తనిఖీకి వచ్చేలోగా గదులు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్‌వోటూజీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సివిల్ ఎస్ఈ బాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఎన్విరాన్‌మెంట్ అధికారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా వెంకటరమణ

వెంకటరమణ

బెల్లంపల్లి, సెప్టెంబర్ 18 : టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా బెల్లంపల్లికి చెందిన సీహెచ్ వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి నియామక పత్రాన్ని అందించారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన, సహకరించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడపల్లి సంపత్, కేంద్ర కమిటీ నాయకులు రవీందర్, బడికెల సంపత్, ఓ రాజశేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజిరెడ్డి నాయకత్వంలో సంఘం పటిష్టానికి పాటు పడుతానని పేర్కొన్నారు.

అందుబాటులో ఉంటా..

బెల్లంపల్లి, సెప్టెంబర్ 18 : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించుకున్నామని, ఇక నుంచి నెలలో పదిరోజులు ప్రజలకు అందుబాటులో ఉంటానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెల్లడించారు. కన్నాల జాతీయ రహదారి పక్కన మిషన్ భగీరథ పంప్‌హౌస్ వద్ద బెల్లంపల్లికి ఎల్లంపల్లి గోదావరి నీటి పథకానికి రూ.60 కోట్లతో బుధవారం కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. త్వరగా నీటి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి, బెల్లంపల్లి ప్రజలకు మంచినీటిని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఆర్డీవో హరికృష్ణ, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, తహసీల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ అధికారులు గంగాధర్, మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

సోమగూడెంలో పర్యటన..

కాసిపేట, సెప్టెంబర్ 18 : బెల్లంపల్లి మండలం సోమగూడెం చౌరస్తాలో కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే వినోద్ పర్యటించారు. సర్వే నంబర్ 3 షాపింగ్ కాంప్లెక్స్ భూమికి సంబంధించిన విషయంలో కొంత మందికి తమ భూమిగా కోర్టు తీర్పు ఆర్డర్ వచ్చిన క్రమంలో స్పష్టత లేక వ్యాపారస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల సర్వే చేయగా, షాపింగ్ కాంప్లెక్స్ భూమి ఈ సర్వేలో కాకుండా ఇతర సర్వేలో ఉందని గుర్తించినట్లు వ్యాపారస్తులు తెలిపారు. ఈ విషయమై కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. వ్యాపారులు సమస్యలను విన్నవించారు. 35 ఏళ్ల నుంచి దాదాపు 100 కుటుంబాలు 80 షెట్టర్లతో పాటు నివాస గృహాల్లో ఉంటూ, వ్యాపారాలు చేసుకుంటున్నామని వివరించారు. 2015లో జీవో 59 ప్రకారం పట్టాలు చేస్తామని సంబంధిత రెవెన్యూ అధికారులు చెప్పడంతో భూ విస్తీర్ణానికి అనుకూలంగా అందరం డీడీల రూపంలో చలానా చెల్లించామని, ఇప్పటి వరకు పట్టాలు అందించలేదని తెలిపారు. వెంటనే పట్టాలు ఇప్పించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వర్తక సంఘం నాయకులు అడప పాపయ్య, మాటేటి రాంచందర్, సామల వెంకటేశ్, వొడ్నాల చిరంజీవి, నాయకులు గోమాస భీమయ్య, ముత్తె భూమయ్య, దూడం మహేశ్, జైన శ్రీనివాస్, పొన్నాల కనకరాజు, వ్యాపారులు ఉన్నారు.

సీఎంకు పోస్టు కార్డు ద్వారా రిటైర్డ్ కార్మికుల వినతి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 18 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నస్పూర్, శ్రీరాంపూర్‌లోని రిటైర్డ్ కార్మికులు సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టు కార్డులు పంపించారు. అసోసియేషన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అలవందార్ వేణుమాదవ్, జిల్లా గౌరవాధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, కార్యదర్శి పులిశెట్టి శంకరయ్య, ఉపాధ్యక్షుడు పుత్తూ రాజన్న మాట్లాడుతూ.. రిటైర్డ్ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెల్లరేషన్ కార్డులు, వృధాప్య పింఛన్, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య, నర్సయ్య, రాజమల్లు, రాంచందర్ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

మందమర్రి, సెప్టెంబర్ 18 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి ఊర చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాలను శుభ్రం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించారు. కమిషనర్ వెంకటేశ్వర్లు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ స్టాఫ్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

తాండూర్, సెప్టెంబర్ 18 : తాండూర్ హైస్కూల్‌లో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు మానవహారం చేపట్టారు. విద్యార్థులకు వ్యాసరచన, స్వచ్ఛతపై ఆర్ట్ పోటీలు నిర్వహించారు. ఎంపీడీవో పీ శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, కార్యదర్శి దివాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘మేదరుల సమస్యలు పరిష్కరిస్తా’

జన్నారం, సెప్టెంబర్ 18 : వెదురు బొంగులపై అధారపడి జీవిస్తున్న మేదరుల సమస్యలను పరిష్కరిస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం మేదరులు, అదివాసీ గిరిజనులు ర్యాలీ తీశారు. అనంతరం మహేంద్ర సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం మండలాధ్యక్షుడు ఎంఆర్ నర్సింగారావు, ప్రధాన కార్యదర్శి కోడిజుట్టు రాజన్న, ఉపాధ్యక్షుడు సిలివేరి నర్సయ్య, అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, నాయకులు మిక్కినినేని రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, మోహన్‌రెడ్డి, మాణిక్యం, ముత్యం సతీశ్, ఘసిఉల్లా, రమేశ్, ఇందయ్య, భీనవేని రాజన్న, కరుణాకర్ పాల్గొన్నారు.

తాండూర్, సెప్టెంబర్ 18 : ప్రపంచ వెదురు దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెదురు సంఘం జిల్లా అధ్యక్షుడు గైని శంకర్, నాయకులు మాట్లాడుతూ.. వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్, బెల్లంపల్లి అధ్యక్షులు పెద్ది కిషణ్, గైని మల్లేశ్, ప్రధాన కార్యదర్శి గైని శ్రీనివాస్, నాయకులు పిట్టల ప్రవీణ్‌కుమార్, నీలమ్ రాజు, బూరమ్ చంద్రమౌలి, వెదురు సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై సమీక్షా సమావేశం

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 18 : జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జాతీయ ప్రామాణికత బృందాన్ని ఏర్పాటు చేసినట్లు మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ అన్నారు. బృందం సభ్యుల(డా అనిల్, డీపీవో ప్రశాంతి, డా శివ ప్రతాప్, పద్మజా, స్టాఫ్ నర్సు శిరీష, ఫార్మాసిస్ట్ గోపి, ల్యాబ్ టెక్నీషియన్)తో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బందికి శిక్షణ, అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లాలోని హమాలీవాడ, రగడంబాలబస్తీ, సాయికుంట బస్తీ దవాఖానలకు అన్ని పారామీటర్స్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఈ కేంద్రాలను జాతీయ ప్రామాణికత కోసం ఎంపిక చేయాలని ఆదేశాల వచ్చినట్లు తెలిపారు. వైద్యులు ప్రసాద్, అనిల్, కృపాబాయి, డీపీవోలు సాగర్, ప్రవళిక, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్య మిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలి

మందమర్రి, సెప్టెంబర్ 18 : ఆరు నెలల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రానున్నాయని, పట్టభద్రులు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. స్థానిక పాత బస్టాండ్ ఏరియాలోని కృష్ణవేణి పాఠశాలలో ట్రస్మా జిల్లా, పట్టణ నాయకులు శేఖర్ రావును శాలువాలతో సన్మానించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్ధయ్య, పట్టణాధ్యక్షుడు పెద్దపెల్లి ఉప్పలయ్య, జిల్లా మాజీ అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, రాం వేణు, నాయకులున్నారు.

అవినీతి అక్రమాలకు స్థానం లేదు

విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సీఎండీ బలరాం

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 18 : సింగరేణి సంస్థలో అవినీతి, అక్రమాలకు స్థానం లేదని సీఎండీ బలరాం స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు అక్రమార్కులు కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిసిందని, అలాంటివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించామన్నారు. ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగం 94911 44104 నంబర్‌కు గానీ, vig@scclmines.com మెయిల్‌కు అధారాలతో పంపించాలని సూచించారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు, రూ.10 వేల ప్రోత్సాహక బహుమతి కూడా ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందించి, అన్‌ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ నిలిపివేస్తామని హెచ్చరించారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారికోసమే ఈ నియామక ప్రక్రియ అమల చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా కంప్యూటర్ ఆధారితంగా ఎక్స్‌టర్నల్ ఉద్యోగ నియామక పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 272 ఎక్స్‌టర్నల్ పోస్టుల ప్రావిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగతా 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని అన్నారు. హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు పాల్గొన్నారు.

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల
LOVE MAKES LIFE BEAUTIFUL
Youthful Family Entertainer
దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION DOLBY ATMOS SOUND


RANA DAGGUBATI PRESENTS
2వ వారం
35
శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 2.00,9.00
GLOBAL CINEMAS LLP


NATIONAL CINEMA DAY 20th SEPT. 2024
₹99/-
Kahan Shuru Kahan Khatam
in cinemas TOMORROW
ADVANCE BOOKINGS NOW OPEN

భలే మంచి ఎంటర్‌టైనర్ నేడే చూడండి
శాంతి 70 - నారాయణగూడ 11.00,9.00
తాళ్ళూరి 70 ఎంఎం ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,6.15
GLOBAL CINEMAS LLP

నేడే చూడండి
HILARIOUS RIOT
RITESH RANA'S SEQUEL
MYTHRI THEATRES
విమల్ 70 ఎంఎం ఏ/సి - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
సంధ్య 35 - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.40
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

BOX OFFICE SHIVATHANDAVAME
4వ వారం
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SUPER HIT...
2వ వారం
ఏ ఆర్ యమ్ 3D
A JITHIN LAAL FILM
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ
ముక్తా ఏ2 రామకృష్ణ 35 - అబిడ్స్(హిందీ 3డీ)
తారకరామ - కాచిగూడ, లక్ష్మీకళామందిర్ - అల్వాల్
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP